# M.A. DEGREE ASSIGNMENT
## PART I - PREVIOUS
## Branch : Telugu
## Paper-I : PRESCRIBED TEXTS (POETRY & DRAMA)

Max. Marks : 20

### మొదటి విభాగం

1. ఈ క్రింది పద్యాలలో రెండింటికి సమగ్ర వ్యాఖ్య రాయండి.

అ) కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవులనేకుల్ చూచుచుండన్మదో
ద్ధురుడై ద్రౌపదినిట్లుసేసిన ఖలున్దుశ్శాసనున్లోకభీ
కరలీలన్వధియించి తద్విపులవక్షశ్శైలరక్తౌఘని
ర్ఝరముర్వీపతిచూచుచుండననినాస్వాదింతునుగ్రాకృతిన్.

ఆ) గ్రహసిద్ధాంతకళావిదుల్ సలిలనక్షత్రంబు నీహారరుక్
సహవాసంబుననభ్రవీథిఁబరివేష స్థాయియైయుండుటన్
బహువర్షంబటఁగల్గునంచుఁదమలోభాషింపగాఁగంచిలో
గృహమేధుల్ భయమందిరింధనతృణక్లేశంబు చింతించుచున్

ఇ) కాంచెన్వైష్ణవుడర్ధయోజనజటాఘాటోత్థశాఖోపశా
ఖాంచ ఝ్జాటచరున్నరుద్రయ దవీయఃప్రేషితోద్యచ్ఛదో
దంచత్కీటకృతవ్రణచ్ఛలన లిప్యాపాదితాధ్వన్యని
స్సంచారాత్తమహాఫలోపమ ఫలస్థాయ ద్వటక్ష్మాజమున్.

ఈ) ఈగతినంతరీపమునకెల్లజనంబులతోడనేగియం
దాగమవేద్యశాలికినతామరపాళికి నిందుమౌళికిం
ద్యాగము భోగముంజెలులయాటలు పాటలు నిత్యకృత్యమై
సాగగఁజూచుచుండిరల శౌరియు సీరియు సంభ్రమంబునన్.

2. **ఈ క్రింది వానిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.**

అ) ఇనసన్నిభతేజుడరిగెనిభపురమునకున్

ఆ) పలుకరెవ్వరు నుత్తమప్రతిభులయ్యు.

ఇ) అంబుధరమాలికలు దక్షిణంబునడబె

ఈ) పట్టిరి ప్రతిన బౌద్ధాది జనులు.

ఉ) వచ్చుసేవింప సురియాళువైష్ణవుండు.

ఊ) నాకుమేనియెడ గాంక్షయులేదిదివోవుటేయురున్.

ఎ) పూజ చేసని యగ్గజరాజమనగ.

ఏ) మకరాంకుడు చేదువగలు మానడు చెలియా.

## రెండవ విభాగం

**ఈ క్రింది వాటిలో నాల్గింటికి సమాధానాలు రాయండి.**

3. పాఠ్యభాగమాధారంగా నన్నయ కవితా రీతులను పేర్కొనండి.
4. పాఠ్యభాగమాధారంగా మాలదాసరి భక్తితత్వాన్ని వివరించండి.
5. చిఱు తొండనంబిగుణ గణాలను పాఠ్యభాగమాధారంగా తెలపండి.
6. చేమకూరవెంకటకవి ప్రతి పద్యచమత్కృతిని పాఠ్య భాగమాధారంగా నిరూపించండి.
7. కూనలమ్మ పదాలలోని తెలుగు భాషాసౌందర్యాన్ని సమీక్షించండి.
8. " గబ్బిలం" నామసార్థక్యాన్ని పరిశీలించండి.
9. ఉత్తరరామ చరిత్రలోనిశ్రీరామ పాత్రౌచిత్యాన్ని పేర్కొనండి.
10. కన్యాశుల్కం లోని గరీశం పాత్రచిత్రణ గావించండి.

# M.A. DEGREE ASSIGNMENT
## PART I - PREVIOUS
## Branch : Telugu
## Paper-II : GENERAL LINGUISTICS

Max. Marks : 20

### విభాగం - ఎ

**ఈ క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. a) ఈ క్రింది ధ్వని సంకేతాలకు నిర్వచనాలు రాయండి.

   r L V W S h t B F m

   b) ఈ క్రింది నిర్వచనాల్లో ఐదింటికి ధ్వని సంకేతాలు రాయండి.

   i) Closed high front unrounded short vowel.

   ii) High back rounded short vowel.

   iii) Half closed rounded short vowel.

   iv) Unvoiced unaspirated dorso velar stop.

   v) Voiced aspirated dorso velar stop.

   vi) Unvoiced unaspirated palatal stop.

   vii) Unvoiced aspirated palatal stop.

   viii) Voiced unaspirated palatal nasal stop.

   ix) Unvoiced unaspirated retroflex stop.

   x) Voiced unaspirated retroflex stop.

(లేదా)

2. క్రింది పదాల్లో పదింటికి ఉచ్చారణ విధేయలిపిలో రాసి, ధ్వనుల్ని ధ్వని పట్టికలో గుర్తించండి.

a) అయ్యు
b) ఇల్లు
c) కబురు
d) కల
e) గంట
f) గిన్నె
g) గోడ
h) చదువు
i) చిలుక
j) చుక్క
k) రథము
l) వాన
m) మామయ్య
n) వేడి
o) శిష్యుడు
p) సంఘం

3. ఈ క్రింది వానిలో నాల్గింటిని గురించి రాయండి.

a) భాషలను జన్య జనక సంబంధ మూలక వర్గీకరణ.
b) భాషాశాస్త్రం-వృద్ధి.
c) భాషాధ్వనుల ఉత్పత్తి
d) ధ్వని – వర్ణం
e) ఆగమాదేశపదాంశాలు
f) భాషలో జరిగే మార్పులు-రకాలు
g) మాండలికాలు-తులనాత్మక పద్ధతి.
h) వ్యవహార భేదకరేఖలు.

## విభాగం – బి

ఈ క్రింది వానిలో నాల్గింటికి వ్యాసరూపసమాధానాలు రాయండి.

4. భాషా శాస్త్రం గురించి ప్రాచ్యులు చేసిన కృషిని వివరించండి.
5. భాషాధ్వనులను వర్గీకరించండి.
6. పదాంశం-సపదాంశాల సంబంధాన్ని నిరూపించండి.
7. పదాంశం – వాక్య విజ్ఞానాల పరస్పర సంబంధాన్ని పేర్కొనండి.

8. భాషలో జరిగే మార్పులకు ధ్వని – అర్థ సంబంధమైన కారణాలను వివరించండి.

9. ధ్వని సూత్రాలకున్న అపవాదాలను నిరూపించండి.

10. మూలభాషా పునర్నిర్మాణం యొక్క ఉపయోగాలు, పరిమితులను పరిశీలించండి.

11. తులనాత్మక భాషానిర్మాణం పద్ధతులను వివరించండి.

12. అభ్యంతరపునర్నిర్మాణం గురించి సమీక్షించండి.

13. మాండలిక పరిశోధనల వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొనండి.

# M.A. DEGREE ASSIGNMENT
## PART I - PREVIOUS
## Branch : Telugu
## Paper-III : HISTORY OF TELUGU LITERATURE

Max. Marks : 20

### విభాగం - ఎ

**ఈ క్రింది వానిలో ఎనిమిదింటికి సమాధానాలు రాయండి.**

1. సాహిత్య అధ్యయన పద్ధతులు.
2. యుగకర్త.
3. యుగవిభజన పద్ధతులు.
4. నన్నయ ఇతర కృతులు.
5. నారాయణ భట్టు.
6. జాను తెనుగు.
7. తిక్కన భారతానికి ఉత్తమాధికారి.
8. భాస్కర రామాయణ కర్తృత్వం.
9. రావిపాటి త్రిపురాంతకుడు.
10. పింగళి సూరన.
11. త్యాగయ్య.
12. వేమన.
13. స్త్రీవాదం.
14. నవల.
15. వ్యాసం.
16. కథానిక.

## విభాగం - బి

**ఈ క్రింది వానిలో నాల్గింటికి వ్యాసరూప సమాధానాలు రాయండి.**

17. వాఙ్మయం, సారస్వతం, సాహిత్య శబ్దాల పుట్టుక - వ్యాప్తిని పరిశీలించండి.

18. నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని వివరించండి.

19. ద్విపద వాఙ్మయం పుట్టుక వికాసాలను విశదీకరించండి.

20. తిక్కన హరిహరనాథ తత్వాన్ని నిరూపించండి.

21. ఎఱ్ఱన సూక్తి వైచిత్రిని పరిశీలించండి.

22. శ్రీనాథుని ఆంధ్రకరణ పద్ధతిని సమీక్షించండి.

23. ఆముక్తమాల్యద కర్తృత్వాన్ని పరిశీలించండి.

24. తెలుగు భాషాసాహిత్యాలపై పాశ్చాత్యులు చేసిన కృషిని నిరూపించండి.

---

# M.A. DEGREE ASSIGNMENT
# PART I - PREVIOUS
## Branch : Telugu
## Paper-IV: TELUGU GRAMMAR, PROSODY&POETICS

Max. Marks : 20

" ఎ" విభాగం నుండి ఆరు ప్రశ్నలకు, 'బి,సి' విభాగాలలో ఒక్కొక్కదాని నుండి రేండేసి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

### విభాగం - ఎ (వ్యాకరణం)

1. అ) రెండు పారిభాషిక పదాలను వివరించండి.

i) దంత్యము ii) ద్రుతప్రకృతికము

iii) ఉపధ iv) గ్రామ్యము

ఆ) రెండింటకి సంధి విడదీసి సంధి లక్షణాన్ని వివరించండి.

i) వీసెడు ii) పాడెంగంధర్వుడు

iii) కందోయి iv) చెందొవ

2. అ) రెండు తత్సమ రూపాలను సాధించండి.

i) సవితృనకును ii) ఓరాములార

iii) వృక్షమ్ము iv) వజ్రాలు

ఆ) రెండు ఆచ్చిక రూపాలను సాధించండి.

i) తేండ్లు ii) కూంతురు

iii) వ్రాలు iv) కన్నె

3. అ) రెండింటికి విభక్తి విధానాన్ని వివరించండి.

i) విద్యచేతయశంబు గలుగు

ii) అధ్యయనము వలనఫలమ్ము

iii) వనము నుండి వచ్చె

iv) మానహానికంటెమరణమేమేలు

ఆ) రెండు సమాసాలను వివరించండి.

i) ముల్లోకములు

ii) తెల్లని గుఱ్ఱము

iii) నీదు కరుణ

iv) నాఁపచేను

4. అ) రెండు సమాసాలను నిరూపించండి.

i) కవ్వడి

ii) అయ్యయికాలము

iii) విరిబోడి

iv) మాత్రపితలు

ఆ) రెండు కృదంత రూపాలకు ప్రక్రియ రాయండి.

i) కలిమి

ii) నేఁత

iii) అడఁకువ

iv) ఓటు

5. అ) రెండు సమాపక క్రియా రూపాలను సాధించండి.

i) వండెను

ii) మేఘములు గర్జిల్లెను

iii) నన్నురక్షింపుము

iv) వండుము

ఆ) రెండు క్రియా రూపాలను సాధించండి.

i) వినవే

ii) చూచుచుంబోవుచున్నాఁడు

iii) వండఁగలవాఁడు

iv) ప్రహరించువాఁడు

6. అ) రెండు తత్సమ ధాతువులను సాధించండి.

i) త్యజించు

ii) ద్రవించు

iii) నుతించు

iv) భేదించు

ఆ) రెండు ప్రేరణ ధాతువులను సాధించండి.

i) పఠింపించు

ii) వండించు

iii) రంజించు

iv) కరఁగించు

7. నాలుగు సూత్రాలను వ్యాఖ్యానించండి.

అ) దీర్ఘము మీద సాధ్యపూర్ణము లేదు.

ఆ) లుప్త శేషంబునకుం బరుషంబులు పరములగునపుడు నుగాగమంబగు.

ఇ) కద్రువనాగమాత

ఈ) మహత్తులగు మగాదులకుం. గయిరాదులకునుడుజ్ఞగునుత్వంబుగాదు.

ఉ) అధికరణంబున సప్తమియగు.

ఊ) కలజ్యను బంధంబుల్వట్టుపరంబగునపుడగు.

ఎ) క్రియా ఫలంబు కర్తృగామియగుచోఁగొనుధాతువును ప్రయుక్తంబగు.

ఏ) ఉన్న-కల నవర్ణకంబుల మీది తచ్ఛబవకారంబునకు లోపంబు విభాషగనగు.

8. ఈ క్రింది వానిలో ఒక అంశం గురించి వ్యాసం రాయండి.

అ) బాల వ్యాకరణ సూత్రరచనా వైశిష్ట్యాన్ని పరిశీలించండి.

ఆ) సంధిని నిర్వచించి, స్వర సంధులను సోదాహరణంగా వివరించండి.

ఇ) తద్ధిత ప్రత్యయాలను సోదాహరణంగా పేర్కొనండి.

## విభాగం – బి (ఛందస్సు)

9. రెండింటికి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

అ) మధ్యాక్కర

ఆ) సీసం

ఇ) శార్థులం

ఈ) లయగ్రాహి

10. ఈ క్రింది పద్యపాదాల ఛందస్సును గుర్తించి యతిని నిరూపించండి.

అ) వానిది భాగ్య వైభవము వానిదిపుణ్యవిశేష మెమ్మెయిన్.

ఆ) చరియంతున్ బవమానమాన సతిరస్కారిత్వ రాహంకృతిన్

ఇ) కటకచరత్కరేణుకరకంపితసాలము శీతశైలమున్.

ఈ) శ్రామంబు న్నానుమద్వి శ్రమము నమరగా సేవ్యమైవృత్తమయ్యెన్.

11. రెండింటిని ఉదాహరణలతో వివరించండి.

అ) గణములు-గణ విభాగం.

ఆ) జాతులు.

ఇ) యతి ప్రాసలు.

## విభాగం - సి (అలంకారాలు)

12. అ) రెండింటిలో అలంకారాలను గుర్తించండి.

i) స్వయంగాతాను చెప్పిన మాటనే తిరిగి ఆలోచించి నిషేధించటం

ii) అనురూప్యంలేని రెండింటికి సంబంధం వర్ణించటం.

iii) తన గుణాన్ని విడిచి, అన్యగుణాన్ని స్వీకరించటం

iv) రెండు వాక్యాలకు ఒకే సామాన్య ధర్మంతో అన్వయముండటం.

ఆ) రెండింటికి లక్షణాలను నిర్దేశించండి.

i) ఆరాజు స్త్రీల చేతమన్మథునిగాను, యాచకుల చేత కల్ప వృక్షముగాను, విరోధుల చేత యమునిగాను చూడబడెను

ii) ఓరాజా! నీవేకీర్తిమంతుడవు-చంద్రుడేకాంతిమంతుడు.

iii) శీతాంశు శేఖరుడైన శివుడు మీతాపాన్ని హరించునుగాక!

iv) ఓ గంగా! పాపాత్ములను గూడ స్వర్గానికి చేర్చే నీకు వివేకమెక్కడిది?

13. రెండు జంటలకు సామ్య-వైషమ్యాలను నిరూపించండి.

అ) స్వభావోక్తి - వక్రోక్తి

ఆ) స్మృతి - భ్రాంతి

ఇ) తుల్యయోగిత - దీపక.

14. ఒక అలంకారంలోని అవాంతర భేదాలను వివరించండి.

అ) రూపకం

ఆ) ఉత్ప్రేక్ష

ఇ) అతిశయోక్తి.

# M.A. DEGREE ASSIGNMENT
## PART I - PREVIOUS
## Branch : Telugu
## Paper-V: FOLK LITERATURE

Max. Marks : 20

### విభాగం - ఎ

ఈ క్రింది వాటిలో ఎనిమిదింటికి సమాధానాలు రాయండి.

1. జానపద సాహిత్యం - వర్గీకరణ.
2. జానపద విజ్ఞానం వల్ల ప్రయోజనాలు.
3. జానపద గేయ వర్గీకరణ.
4. బాంధవ్యగేయాలు.
5. పారమార్థిక గేయాలు.
6. అద్భుతరస గేయాలు.
7. లక్ష్మణ దేవరనవ్వు.
8. శ్రీకృష్ణ జననం.
9. బాల నాగమ్మ పాట.
10. సర్వాయి పాపనికథ.
11. తోలు బొమ్మలాటలు.
12. వీధి నాటకాలు.
13. పగటి వేషాలు.
14. బుర్ర కథలు.
15. జానపద సంస్కృతి - జాతరలు.
16. జానపద వృత్తి గాయకులు.

## విభాగం – బి

**ఈ క్రింది వానిలో నాల్గింటికి వ్యాసరూప సమాధానాలు రాయండి.**

17. వాఙ్మయం, సారస్వతం, సాహిత్య శబ్దాల పుట్టుక – వ్యాప్తిని పరిశీలించండి.

18. నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని వివరించండి.

19. ద్విపద వాఙ్మయం పుట్టుక వికాసాలను విశదీకరించండి.

20. తిక్కన హరిహరనాథ తత్త్వాన్ని నిరూపించండి.

21. ఎర్రన సూక్తి వైచిత్రిని పరిశీలించండి.

22. శ్రీనాథుని ఆంధ్రకరణ పద్ధతిని సమీక్షించండి.

23. ఆముక్తమాల్యద కర్తృత్వాన్ని పరిశీలించండి.

24. తెలుగు భాషాసాహిత్యాలపై పాశ్చాత్యులు చేసిన కృషిని నిరూపించండి.

---